నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 8 డిసెంబర్ 2023 | FRIDAY, DECEMBER 8, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 8 PAGES


# సీనియర్లకే పట్టం

దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌కు మంత్రివర్గంలో చోటు

..మధ్యపేజీలో

- ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దుద్దిళ్ల
- అమాత్యుడిగా రెండోసారి అవకాశం..
- విద్యార్థి నాయకుడి నుంచి ఎదిగిన పొన్నం
- మొదటిసారిగా మంత్రి పదవి..
- ఇద్దరికీ కలిసొచ్చిన అనుభవం, పనితీరు
- కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు







హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో మంత్రులుగా ప్రమాణం స్వీకారం చేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్

కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లా నుంచి ఇద్దరు సీనియర్లకు మంత్రి పదవులు వరించాయి. అందరూ అనుకున్నట్టుగానే మంథని నుంచి గెలిచిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అలాగే హుస్నాబాద్ నుంచి విజయం సాధించిన పొన్నం ప్రభాకర్‌కు దక్కాయి. గురువారం ముఖ్యమంత్రితోపాటు వీరిద్దరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఆది నుంచీ కాంగ్రెస్‌కు అండగా ఉన్న వీరు, ఓటమి, గెలుపులను సమాంతరంగా భావిస్తూ అదే పార్టీలో కొనసాగారు. శ్రీధర్‌బాబు మంథని గడ్డపై ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు సృష్టించడమే కాదు, గతంలోనే మంత్రి బాధ్యతలతోపాటు మరెన్నో పదవులు స్వీకరించి మంచి పేరు సంపాదించుకున్నారు. అలాగే విద్యార్థి దశ నుంచి అంచలంచెలుగా ఎదిగిన పొన్నం, ఎన్‌ఎస్‌యూఐ నుంచి ఎంపీగా, ఆనాటి ఆంధ్రప్రదేశ్ ఎంపీల కన్వీనర్‌గా పని చేయడంతోపాటు వివిధ పదవులు చేపట్టారు. నాడు తెలంగాణ ఏర్పాటు కోసం సొంత పార్టీలోనే ఎదురుతిరిగిన వ్యక్తిగా నిలిచారు. ఈ నేపథ్యంలోఅనుభవం, పార్టీకి అందించిన సేవలు.. తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ ఇద్దరికీ మంత్రి వర్గంలో చోటు కల్పించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జిల్లాకు రెండు అమాత్య పదవులు రావడంతో హస్తం శ్రేణులు సంబురాలు చేసుకున్నాయి.

**- కరీంనగర్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**



కోరుట్లలో సంబురాలు జరుపుకొంటున్న కాంగ్రెస్ శ్రేణులు

## ‘ముందస్తు’ దిశగా

# కేంద్రం అడుగులు

..మధ్యపేజీలో

**తాజాగా ఎన్నికలు జరిగిన ఐదు రాష్ట్రాల్లో ఓటరు జాబితా సవరణకు ఆదేశాలు**




- జనవరి ఒకటి నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదుకు అవకాశం
- ఫిబ్రవరి 8న తుది జాబితా ప్రకటన
- మార్చిలోనే లోక్‌సభ ఎలక్షన్లు ఉండే చాన్స్?

లోక్‌సభ ముందస్తు ఎన్నికలకు కేంద్రం అడుగులు వేస్తున్నదా..? అందు కోసం అంతా సిద్ధం చేస్తున్నదా..? అంటే అవుననే సమాధానం వస్తున్నది. నిబంధనల ప్రకారం 2024 ఏప్రిల్‌లో జరగాల్సిన ఎన్నికలను ఈ సారి మార్చిలోనే నిర్వహించే అవకాశం కనిపిస్తున్నది. ఓటరు జాబితా సవరణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా హడావుడిగా జారీచేసిన ఆదేశాలు ఇదే సంకేతాన్ని ఇస్తున్నాయి. అంతేకాదు, సవరించిన ఓటరు తుది జాబితా సైతం 2024 ఫిబ్రవరి 8నే ప్రకటించాలని ఆదేశించడం ‘ముందస్తు’ను బలపరుస్తున్నాయి. మరోవైపు అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేస్తుండగా, వీటన్నింటినీ చూస్తే.. పక్కాగా కేంద్రం ముందస్తు ఎన్నికలకు వెళ్లే అవకాశాలే అధికంగా ఉన్నాయనే అభిప్రాయాలు రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమవుతున్నాయి. **- కరీంనగర్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

## ఉత్తమ ఉద్యానవన రైతుగా రామచంద్రారెడ్డి

..వివరాలు 8లో

- రామడుగు మండలం గోపాల్‌రావుపేటకు చెందిన రైతు ఘనత
- ఢిల్లీలో అవార్డు ప్రదానం

## మోకీలు మార్పిడి

# చికిత్సకు కేరాఫ్

**కార్పొరేట్‌కు దీటుగా వేములవాడ సర్కారు దవాఖాన సేవలు**

- అందుబాటులో అధునాతన వైద్యం
- అరుదైన శస్త్రచికిత్సలు.. ఆధునిక సేవలు
- ఇప్పటికే 25మందికి మోకీలు మార్పిడి ఆపరేషన్లు
- ప్రైవేట్‌లో రూ.లక్షల్లో ఖర్చయ్యే ఆపరేషన్లు పూర్తి ఉచితం
- పేద, మధ్య తరగతి వర్గాలకు తప్పుతున్న ఆర్థిక భారం

..మధ్యపేజీలో

వేములవాడ ఏరియా దవాఖాన




వేములవాడ సర్కారు దవాఖాన కార్పొరేట్‌కు దీటుగా సేవలందిస్తున్నది. బీఆర్‌ఎస్ సర్కారు తీసుకున్న చర్యలు, కల్పించిన సౌకర్యాలతో అరుదైన సర్జరీలకు కేరాఫ్‌లా మారింది. లక్షల రూపాయల విలువైన మోకీలు మార్పిడి సర్జరీలను పూర్తి ఉచితంగా అందిస్తున్నది. ఇప్పటివరకు 25 మందికి శస్త్రచికిత్సలు విజయవంతంగా చేయగా, పేద, మధ్య తరగతి వర్గాలపై ఆర్థికభారం తప్పుతున్నది. **- వేములవాడ, డిసెంబర్ 7**

## ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- ధాన్యానికి రూ. 500 బోనస్ చెల్లించాలి
- ఆడబిడ్డల పెండ్లిళ్లకు రూ. లక్ష, తులం బంగారం ఇవ్వాలి
- జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌ను సైతం ప్రశ్నించాలి
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

.. 8లో

## 60కి పైగా హక్కులు సాధించాం

- ఒక్క ఆందోళన కూడా లేకుండా తీసుకువచ్చాం
- 19 వేలకు పైగా ఉద్యోగాలు ఇప్పించాం
- సింగరేణి కార్మికులను ఓటడిగే హక్కు మాకే ఉంది
- కొన్ని సంఘాల దుష్ప్రచారాన్ని కార్మికులు తిప్పికొట్టాలి
- టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి
- వకీలుపల్లి గనిపై గేట్ మీటింగ్

.. 2లో